01ATP03F_01ATP03F.qxd 03-05-2024 PM 10:53 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 04 మే 2024 | పేజీలు : 04


# నేడే సిఎం జగన్ రాక

## ❖ హీటెక్కిన హిందూపురం రాజకీయం

హిందూపురం, మే 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం హిందూపురం పర్యటనకు వస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు ఎంజిఎం మైదానంలో హెలిప్యాడ్‌లో దిగి అంబేద్కర్ సర్కిల్ చేరుకుని బహిరంగసభలో బస్సు యాత్ర ద్వారా ప్రసంగిస్తారు. తదుపరి చిత్తూరు జిల్లా పలమనేరు ఆ తరువాత నెల్లూరు సిటీలో జరిగే బహిరంగసభల్లో పాల్గొనన్నారు. ఇటీవల వైసిపి అభ్యర్థి దీపిక నామినేషన్ కార్యక్రమానికి ఊహించిన దానికంటే ఎక్కువగా పార్టీ క్యాడర్, జనం వేల సంఖ్యలో తరలిరావడంతో పార్టీతో కొత్త ఉత్సాహం నింపింది. ఇదే ట్రెండును కొనసాగించేందుకు అంతకు రెండింతలు జనం దాదాపు 50 వేల మందితో బహిరంగసభ సక్సెస్ చేయాలని పార్టీ నాయకులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు కేవలం పది రోజులు మాత్రమే వుండడంతో సిఎం జగన్ సభ ఓట్ల రూపంలో కలిసి వస్తుందని వైసిపి శ్రేణులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో శ్రీసత్యసాయి జిల్లాలో జరిగే సిఎం పర్యటన ఇదే కావడంతో హిందూపురం నుండే కాకుండా పరిసర నియోజకవర్గాల నుండి కూడా భారీగా పార్టీ శ్రేణులు తరలిరానున్నారు. కాగా ఏపి రాజకీయ చరిత్రలో టిడిపి కంచుకోటగా ప్రత్యేకస్థానం వున్న హిందూపురం అసెంబ్లీ స్థానాన్ని ఈ ఎన్నికల్లో ఎలాగైనా చేజిక్కించుకోవాలని సిఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు. ఇప్పటికే రెండు మార్లు ఎమ్మెల్యేగా





గెలిచిన బాలయ్య మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని బావిస్తుండగా దానికి బ్రేక్ చేసి వైసిపి జెండా ఎగురవేయాలని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ఆ పార్టీ అధిష్టానం పక్కా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఆ పార్టీలో తీవ్రస్థాయిలో వున్న గ్రూపులు సమసి ఇటీవల కాలంలో ఏకమైనట్లు కనిపిస్తున్నాయి. చిన్న చిన్న సమస్యలు వుంటే సిఎం రాకతో అవి పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేస్తే టిడిపిని ఓడించడం పెద్ద కష్టమేమి కాదని కూడా ఆ వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. 40 ఏళ్ల టిడిపి గెలుపు రికార్డులో ఎదుటి పార్టీ విభేదాలే ప్రధాన కారణమన్న ఆరోపణలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వున్న విషయం అందరికి తెలిసిందే. దీనిపైనే టిడిపి ఆధారపడిందన్న విమర్శలు లేకపోలేదు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గంలో ఇప్పటికే వివిధ మండలాల్లో చురుగ్గా ప్రచారం నిర్వహించి రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో బస్సు యాత్ర నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి, కుమార్తెలు మొత్తం కుటుంబం అంతా హిందూపురం ప్రచార రంగంలోకి దిగారు. మరోవైపు మంత్రి పెద్దిరెడ్డి హిందూపురంలోని అన్ని పంచాయతీల్లో సమీక్షలు, పట్టణంలో కూడా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించి పార్టీ గెలుపు కోసం తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం వైసిపి, టిడిపి ఢీ అంటే ఢీ అనే పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు.









## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి మరోమారు ఆశీర్వదించండి

### - రుద్రం పేటలో ఎమ్మెల్యే అనంత విస్తృత పర్యటన



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురంసిటీ, మే 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కోరారు. అర్బన్ నియోజకవర్గంలోని రుద్రంపేటలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి ఆదర్శంగానిలిచేలా సుపరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు. అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. సచివాలయ వాలెంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి కులాలు,మతాలు పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనతను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాధించారన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో నగరాన్ని అభివృద్ధి చేశ్యామన్నారు. నగరానికి ధృటుగా రుద్రం పేట పంచాయితీని అభివృద్ధి చేశ్యామని పేర్కొన్నారు. రుద్రం పేట పంచాయితీలో తాగునీటి సమస్య శాశ్విత పరిష్కారానిఇక చర్యలు చేపట్టామని ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయన్నారు. మీ కళ్లముందు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఈసపీని గెలిపించి ముఖ్యమంత్రిని మరోమారు తీసుకొచ్చేందుకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రుద్రం పేట పంచాయితీలో అడుగడుగునా ఎమ్మెల్యే అనంతకు ప్రజల నుంచి స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలోపలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం

### - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జనరల్ అబ్జర్వర్ అన్నుకుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మే 03, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీతస్యసాయిజిల్లాలో ప్రశాంత వాతవారణంలో నిష్పాక్షిక ఎనిక్నకలు నిర్వహించేందుకు మిగతా 2 లో...



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, ఎస్‌పి, అబ్జర్వర్లు తదితరులు












## జీడిపల్లి రిజర్వాయరు చుట్టూ

# "కళ్యాణదుర్గం రాజకీయం"

### - ఎన్నికల ప్రచారంలో 114 చెరువులకు సాగునీరు అందించే అంశమే ప్రధానాంశం




కళ్యాణదుర్గం, మే 3 ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల్లో జీడిపల్లి రిజర్వాయరు నుండి కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే ఎన్నికల ప్రచారప్రధానాంశంపైనే కళ్యాణదుర్గం రాజకీయం తిరుగుతోంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో 114 చెరువులకు సాగునీరు నింపుతామంటూ తొలి ప్రాధాన్యత హామీగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా శుక్రవారం కళ్యాణదుర్గం కరణం భవన్‌లో బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి విలేఖరుల సమావేశంలో బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా కళ్యాణదుర్గంలో 114 చెరువులకు, రాయదుర్గంలో బిటిపి ద్వారా 58 చెరువులకు సాగునీరు అందించడంలో రాష్ట్ర అర్థిక పరిస్థితి అనుకూలించకపోతే టిడిపి-బిజెపి కూటమిలో ఉన్నందున కేంద్రంతో చర్చించి నిదులు సమకూర్చేందుకు కృషి చేయడంలో తనకెంతో నమ్మకం ఉందని సంచలన ప్రకటన చేసారు. ఎన్నికల హామీగా ప్రకటిస్తున్న పార్టీలు 114 చెరువుల సాగునీటి ప్రాజెక్టుకు వీలైతే బిజెపి ద్వారా పూర్తి చేసే బాధ్యతలను బిజెపి కూడా తీసుకుంటుంది కాపు రామచంద్రారెడ్డి ప్రకటిచ్చడం చర్చనీయాంశం అవుతోంది. ఈ సందర్భంగా జీడిపల్లి రిజర్వాయరు పూర్వపరాలు పరిశీలిస్తే టిడిపి వ్యవస్థాపక అధినేత ఎన్.టి.రామారావు అనంతపురం వరప్రసాదినిగా హంద్రీ నీవా ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. 40 టిఎంసిల సామర్థ్యంతో అనంతకు సాగు-తాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే సుమారు రెండు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు నత్తనడకే నడిచింది. అనంతరం

మిగతా 2 లో...

# మెట్టు అసెంబ్లీ మెట్లు ఎక్కేనా..?

### - మాజీ మంత్రి కాలవను ఢీ కొట్టేనా..? - హోరా హోరీగా ప్రచారం

అనంతపురం, మే 03 ప్రభాతవార్త బ్యూరో

రాయదుర్గం అసెంబ్లీ రాజకీయం రసవత్తరంగా మారింది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఈ ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేస్తున్నారు. వైసీపీ తరుపున ఏపి ఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పోటీ చేస్తున్నారు. రాయదుర్గం శాసనసభ స్థానంలో కాలవ శ్రీనివాసులు, మెట్టు గోవిందరెడ్డి మధ్య గట్టిపోటీ నెలకొంది. మాజీ మంత్రి కావల శ్రీనివాసులు మంచి వాక్‌దాడితో తన దైన వ్యూహాలతో దూసుకుపోతున్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు వచ్చే విధంగా కాలవ యత్నిస్తున్నారు.ఈ విషయంలో వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనదైన శైలిలో దూసుకుపోలేక పోతున్నాడని వచ్చిన అవకాశాన్ని



కాలవ శ్రీనివాసులు



మెట్టు గోవిందరెడ్డి

సద్వినియోగం చేసుకోలేక పోతున్నాడని రాయదుర్గం పట్టణంలో వైసీపీ బలాన్ని పెంచుకోలేక పోతున్నారని, సొంత పార్టీ నుంచి విమర్శలు ఎక్కువవుతున్నాయి. మంచి వ్యక్తి అని, మెతక స్వభావి అని, నిజాయితీ పరుడని అభిప్రాయం ఉన్నప్పటికీ రాయదుర్గం స్థానంలో వైసీపీ జెండా ఎగరేసేందుకు గట్టిగా వ్యూహాలు రచించడం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ ఎన్నికల్లో రాయదుర్గం స్థానం నుంచి మెట్టు గోవిందరెడ్డి అసెంబ్లీ మెట్లు ఎక్కెనా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మెట్టు గోవిందరెడ్డి ప్రముఖ పారిశ్రామిక వేత్త, వందల కోట్లకు అధిపతి. బెంగుళూరులో గార్మెంట్ పరిశ్రమలు ఉన్నాయి. బెంగుళూరు, రాయదుర్గం ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కూడా నిర్వహిస్తుంటారు. ఆర్థికంగా సంపన్నుడైనప్పటికీ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం తగిన రీతిలో నిధులు ఖర్చు చేసేందుకు మెట్టు గోవిందరెడ్డి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు ఎక్కువవుతున్నాయి. మెట్టు గోవిందరెడ్డి 2004 సంవత్సరంలో రాయదుర్గం స్థానం నుంచి టిడిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు టిడిపి టికెట్ ఇవ్వడంతో ఆ ఎన్నికల్లో కాలవ

మిగతా 2 లో...

02ATP27_02ATP27.qxd 03-05-2024 PM 10:52 Page 1



## వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక...

రాయదుర్గం రూరల్, మే 03 ప్రభాతవార్త:



పార్టీలోకి చేరిన వారికి టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న కాలవ

మండల పరిధిలోని మెచ్చిర గ్రామంలోని వైసీపీకి చెందిన 25కుటుంబాలు శుక్రవారం పాటిల్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో బోర్‌వెల్ నాగరాజురెడ్డి, కల్లవ సోమశేఖర్‌రెడ్డి తదితరులు రాయదుర్గం పట్టణంలోని తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి, రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు టిడిపి పండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరూ పార్టీకోసం కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ హనుమంతు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సీజ్ ఒకరి అరెస్టు....

డి.హీరేహాళ్, మే 03 ప్రభాతవార్త:



కర్ణాటక మద్యం పట్టుకున్న ఎస్సై...

అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం డి.హీరేహాళ్ కాదలూరు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొత్తూరు గ్రామానికి చెందిన వడ్డే రాజేష్ అనే వ్యక్తిని పట్టుకొన్నట్లు ఎస్సై చెప్పారు. ముద్దాయి వద్ద నుండి 75టెట్రా ప్యాకెట్లు, ఒక మోటార్ సైకిల్ స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బండితో అంబిక ఆత్మీయ కలయిక...

డి.హీరేహాళ్, మే 03 ప్రభాతవార్త:



వాల్మీకి సంఘం అధ్యక్షుడిని కలిసిన అనంత ఎంపి అభ్యర్థి అంబికా

అనంతపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్పతో ఆత్మీయంగా కలిశారు. శుక్రవారం ఆయన రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు స్వగృహంలో తన అనుచర వర్గంతో కలిసి ఆత్మీయంగా పలకరించారు. వాల్మీకి సంఘం అధ్యక్షుడిని కలిసిన అంబికా రాయదుర్గం నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం అనంతపురం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల రాజకీయ పరిస్థితులపై ఇద్దరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో అనంత తెదేపా అభ్యర్థి అంబిక తనకు మద్దతుగా కలిసిరావాలని వాల్మీకి సోదరులతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారి మద్దతు తనకు వచ్చేలా చూసి ఓట్లు వేయించాలని వాల్మీకి సంఘం అధ్యక్షులను ఆయన కోరారు. అంబిక తోపాటు ఆయన ఆత్మీయులు బండి స్వగృహంలో కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున అంబికను సన్మానించడం జరిగింది. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మలకన్న, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, ఆ సేవా సమితి సభ్యులు అజయ్‌టైలర్ రఘు, ఆత్మీయులు న్యాయవాధులు జి.లోకానంద, సూర్యజాన్సన్, మిత్రులు గాజుల బీమరాజులు, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం అధ్యక్షులు విరాళం వితరణ...

డి.హీరేహాళ్, మే 03 ప్రభాతవార్త:



విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణ ఆలయం అభివృద్ధి పనులకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఆ ఆలయ గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం అందజేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన వ్యాపార దుకాణంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి యూత్ హరీష్‌కుమార్, నరేంద్ర, అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాధులు సూర్యజాన్సన్, రఘునాయక్‌లతో కలిసి విరాళం ఇచ్చారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున ఆ ఆలయ కమిటి అధ్యక్షులు గెల్లి రామరాజు, కోశాధికారి గెల్లి వాసులకు రూ.10,100లు విరాళం అందించారు. గత రెండు రోజుల క్రితం జరిగిన ఆలయ కమిటి సమావేశంలో నిర్ణయించిన తీర్మానం మేరకు ఆ ఆలయ కమిటి సభ్యులు విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధి పనులు చేయాలని తీర్మానించారని ఆయన తెలిపారు.

## టిడిపి అభ్యర్థిని గెలిపించుకుందాం.. స్థానిక సమస్యలను పరిష్కరించుకుందాం

శెట్టూరు, మే 3 ప్రభాతవార్త



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిపి.రామన్న

కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు మద్దతుగా శెట్టూరు మండలంలో టిపి.రామన్న పాత్రికేయులసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్న నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 114 చెరువులకు నీరు నింపాలనన, నియోజకవర్గం ప్రజలకు తాగునీరు,సాగునీరు అందాలన్నా, నిరుద్యోగులు వలసలు ఆగాలన్న పరిశ్రమలు రావాలన్నా, నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు కావాలన్నా అమిలినేని సురేంద్రబాబు ఎమ్మెల్యేగా గెలవాలని అందుకే విద్యార్థి, నిరుద్యోగ ఐక్య వేదిక (విఎన్ఐవి) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కావున ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిపి రామన్న పిలుపునిచ్చారు.

## గర్బిణీ స్త్రీ వైద్యానికి ఆర్థిక సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌బద్దేనాయక్

శెట్టూరు, మే 3 ప్రభాతవార్త

మండలంలోని కైరేవు గ్రామానికి చెందిన మంజునాథ్ భార్య నవ్య ప్రస్తుతం 5 నెలల గర్బిణీ స్త్రీ ఇంతకు మునుపు 4 సార్లు అబార్షన్ అవ్వడం వలన ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో రోజుకు రూ.470 రూపాయల ఇంజక్షన్ వేయించాలి ఇలా కాన్పు అయ్యేవరకు అనగా 4 నెలల ప్రతి రోజు ఇంజక్షన్ వేయాలని డాక్టర్లు సూచించారు. ఇంజక్షన్‌లకు డబ్బులు లేవని దాతలు ఎవరైనా ఆదుకోవానలి కోరగా గ్రామ యువకుల ద్వారా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టును సంప్రదించగా చైర్మన్‌బద్దేనాయక్ కైరేవు గ్రామాన్ని సందర్శించి 20వేలు నగదును చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్ అందించారు. ఈ కార్యక్రమంలోట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచడానికే ఇవ్వలేదు.. ప్రాజెక్టులకు ఇంక ఎక్కడ..

**- ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు**

**- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని**

శెట్టూరు, మే 3 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చౌళూరు, కనకూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగు దేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పూల వర్షం కురిపించి ఘన స్వాగతంపలికారు. అనంతరం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. గత జగన్ ప్రభుత్వంలో 20శాతం పనులు జరిగిన వాటిని పూర్తిగా ఆపాలని జగన్ ఒకజీవో తీసుకొచ్చిఆపాడు.,. తిరిగిరెండున్నరేళ్ల తరువాత ముఖ్యమంత్రినిఒప్పించి ప్రాజెక్టు క్లియరెన్స్ తీసుకుంటే రైతులకు పరిహారం ఇవ్వకుండా ఆపారు.చిన్నపాటి ఉద్యోగులు అయిన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నాలు చేసినా వేతనాలు పెంచని వ్యక్తి ఇక ప్రాజెక్టులకు ఎక్కడ ని ధులు ఎక్కడ ఇస్తాడు..కాబట్టే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడుని ఒప్పించి రెండున్నరేళ్లలో బిటిపి కాలువ, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పూర్తి చేసి ప్రతి చెరువుకు సాగు నీళ్ల తీసుకువస్తా, తాగునీరు విషయం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇంటింటికి కుళాయి వేసి మంచినీళ్ల అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, శెట్టూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపికి చెందిన 35కుటుంబాలు వైసీపీలో చేరిక..

గుమ్మఘట్ట, మే 03 ప్రభాతవార్త:



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మెట్టు

మండల పరిధిలోని ఆర్.కొత్తపల్లి గ్రామంలో వైస్ ఎంపిపి రామకృష్ణరెడ్డి, కొత్తపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీకి చెందిన 35కుటుంబాలు శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి స్వగృహంలో వైసీపీ తీర్థం పుచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రహేల్లాద, గోపాల్, వన్నూరప్ప, జె.వేమానంద, జె.వెంకటేశులు, జె.రాజు, ఉమేష్, తిప్పేస్వామి, ఆంజినేయులు, తిప్పేస్వామి, రామాంజినేయులు, ఓబులేసు, వీరేష్, గురుమూర్తి, మారెప్ప, రమేష్, టి.వేమానంద, సి.వీరేష్, మాంతేష్, లక్ష్మణ్, మీసాల రాజు, తిప్పేస్వామి, మీసాల చంద్ర, రుద్రముని, తలారి తిప్పేస్వామి, కబాబ్ కృష్ణ, తలారి సంగప్ప, జె.మంజునాథ వీరికి రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వైకాపా కండువాలు వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును గుర్తించి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు తండోప తండాలుగా వైకాపాలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆయన హితువు ఫలికారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరడికెరలో వైసీపిని వీడి తెదేపాలో చేరిన 8,10వ వార్డుమెంబర్‌లు

బ్రహ్మసముద్రం మే 03 ప్రభాతవార్త,



పార్టీలోకి కండువావేసి ఆహ్వానిస్తున్న దృశ్యం

మండంలోని ఎరడికెరకు చెందిన 8వ వార్డు మెంబర్ గురుస్వామి, 10వ వార్డుకు చెందిన తిమ్మప్ప, వెంకటేశులు వైసీపిని వీడి తెదేపా మండలకన్వినర్ శ్రీరాములు అధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు పార్టీ సిద్దంతాలు నచ్చి వైసీపిని వీడి తెలుగుదేశంలో చేరిన వారికి కండువాలువేసా పార్టీలోకి సాదరంగా అహ్వానించారు.పార్టీని నమ్ముకుని తెదేపాలో చేరిన ప్రతిఒక్కరికి పార్టీ అండగావుంటుందని అన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో పల్లెనిద్ర చేసిన డియస్‌పి శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం మే 03 ప్రభాతవార్త,



పల్లే నిద్రలో డియస్‌పి శ్రీనివాసులు

మండంలోని నాగిరెడ్డిపల్లిలో కళ్యాణదుర్గం డియస్‌పి శ్రీనివాసులు పల్లేనిద్ర చేపట్టారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి సమస్యాత్మక గ్రామంగా వున్నందున ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు జరిగినా ప్రజలుఇబ్బందులు పడతారని అందువలన ప్రజలుప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం సిఐ నాగరాజు,యస్ఐ పరశురాముడు అక్కడే పల్లేనిద్రలో పాల్గొన్నారు.

## మొన్న టిడిపిలో చేరిన 50 దళిత కుటుంబాలు నేడు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు

కుందుర్పి, మే 03 ప్రభాతవార్త



వైసీపీలో చేరుతున్న దృశ్యం

కుందుర్పి మండల కేంద్రం ఎస్సీ కాలనీ 50 దళిత కుటుంబాలను టిడిపి నాయకులు ప్రలోభాలకు గురి చేసి వారికి మాయ మాటలు చెప్పి బొలెరా వాహనంలో గురువారం రోజున కళ్యాణదుర్గం పట్టణ్ణానికి తీసుకెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో కండువాలు వేసి పార్టీలోకి తీసుకున్నారు. నేడు (శుక్రవారం) వారు స్థానిక సర్పంచు మారుతీశ్వరి రామమర్తి, వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, ఎంపిటిసి గంగమ్మ, హనుమంతరాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు రాజగోపాల్, ఎస్ఎంసి చైర్మన్ నాగేంద్ర, ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరుతున్నామని ఎస్సీ కాలనీ 50 దళిత కుటుంబాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తలారి పెద్దఓబులేసు, స్టూడియో కృష్ణ వార్డు మెంబర్ మంజునాథ్, తిప్పయ్య,నారాయణస్వామి, అన్వేష్, సురేష్, దొనతిమ్మబాబు, ఆనందముని వన్నూరప్ప, హనుమంతరాయుడు, రేవన్న తదితరులు పాల్గొనా న్నరు.

## బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు నిర్మాణంలో మాటతప్పిన సిఎం జగన్మోహన్‌రెడ్డి

- 2021 జూలై 8 నాటి వై.ఎస్.అర్ జన్మదిన రైతు దినోత్సవ వీడియో ప్రదర్శన - వైకాపా అభ్యర్థి తలారి రంగయ్యను ఉమమహేశ్వరనాయుడు అవమానిస్తున్నారు. - విలేఖరుల సమావేశంలో బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం, మే 3 ప్రభాతవార్త




విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి కూటిమి నేత కాపు రామచంద్రారెడ్డి

బిటిపి ప్రాజెక్టుకు 2 టిఎంసిల నీరు, కళ్యాణదుర్గంలో 114 చెరువులకు, రాయదుర్గంలో 58 చెరువులకు సాగునీరు అందించే ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదిక నిర్మిస్తామని 2021 జూలై 8వ తేదిన దివంగత నేత డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజున రాయదుర్గంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ప్రకటించి, ఇప్పటి దాకా నిర్మించక పోవడం సిఎం జగన్మోహన్‌రెడ్డి మాటతప్పారని బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి అరోపించారు. శుక్రవారం కళ్యాణదుర్గం కరణం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయరు నుండి కళ్యాణదుర్గం 114 చెరువులకు సాగునీరు నింపడంలో కళ్యాణదుర్గం అభ్యర్థి, కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసి, అమాయక ప్రజలు మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటోందని, అందువల్ల టిడిపి-బిజెపి కూటమిలో ఉన్నందున అవసరమైతే భారత ప్రధాని నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్లి నిదులు తీసుకువచ్చి బిటిపి ప్రాజెక్టు పనులు పూర్తీ చేస్తాననే నమ్మకం తనకుందని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా తెలుగుదేశం ఇన్‌చార్జిగా ఉండి ఇటీవలే వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఉమామహేశ్వరనాయుడు అభ్యర్థి తలారి రంగయ్యతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మన ఊరికి ఎవరొచ్చారంటూ ప్రజలకు తానే అభ్యర్థి తలారి రంగయ్యను పరిచయం చేస్తున్నట్లు, ప్రజలకు తలారి రంగయ్య ఎవరో తెలియదన్నట్లు వ్యవహరిస్తున్న తీరు తనకే అర్థం కావడం లేదని, అంతేకాకుండా ఎన్నికల ప్రచారంలో తానే అభ ్యర్థిలాగా ప్రజలకు అభివాదాలు చేయడం, ప్రసంగాలుచేయడంచూస్తే అభ్యర్థితలారి రంగయ్యనా..? లేక ఉమామహేశ్వరనాయుడా..? అన్నఅనుమానం తనకే కలుగుతోందని ఎద్దేవాచేసారు. భవిష్యత్తులో తలారి రంగయ్య స్థానంలో ఇన్‌ఛార్జి బాధ్యతులు తీసుకోవాలన్న దురాశతో వ్యవహరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందన్నారు. వాస్తవానికి తలారి రంగయ్య మంచి విద్యావంతుడని, డాక్టరేట్ తీసుకుని డాక్టర్ రంగయ్యను డమ్మీ రంగయ్యను చేస్తున్నారని ఎద్దేవా చేసారు.ఉమామహేశ్వరనాయుడు తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చక్కా సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి సోమశేఖర్,పట్టణ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న కేంద్ర మంత్రి అమిత్‌షా రాక

ధర్మవరం రూరల్, మే 03 ప్రభాతవార్త



కేంద్ర మంత్రి అమిత్‌షా

ఈ నెల 5న కేంద్ర భారతీయ జనతాపార్టీ మంత్రి అమిత్‌షా ధర్మవరం పట్టణానికి రానున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తేదేపా, జనసేన, బిజెపి కూటమిలో ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించడం జరిగింది. బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో గుడ్ మార్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా నియజకవర్గప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీరుస్తూ.. టిడిపి కంచుకోటలు బద్దలు కొట్టి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గంలో స్థాన బలం సంపాదించుకున్నాడు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమికి చెందిన సత్యకుమార్ వైసీపీ అభ్యర్థిపై ఎలాగైనా ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని గట్టిగా ప్రయత్నస్తున్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షాను ప్రచారానికి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ ఆమ్వానించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు. ఈ నెల 5న ఉదయం 9 గంటల 45 నిమిషాలకు బెంగుళూరు విమానాశ్రమం నుంచి బయల్దేరి హెలీక్యాప్టర్ ద్వారా 10:30 గంటలకు ధర్మవరం చేరుకుంటారు. ధర్మవరం అమిత్‌షా రాక కూటమి అభ్యర్థి బిజెపి గెలుపుకు నాంది అవుతుందా.. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కార్యక్రమం పని చేసే విజయం సాధిస్తారా.. వేచిచూడాల్సిందే.

## వైసిపి అరాచక పాలనకు ఓటుతో బుద్ధిచెప్పాలి

- కూటమి అభ్యర్థిపల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 05 ప్రభాతవార్త



ప్రచారం చేస్తున్న పల్లె సింధూరరెడ్డి

వైసిపి అరాచక పాలనకు ప్రజలు ఓటుతోనే బుద్ధిచెప్పాలని టిడిపి కూటమి అభ్యర్థి పల్లె సంధూరరెడ్డి పిలువునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతిగ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమెకు మహిళలు,టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఇంటింటికి వెల్లి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి వేయించి గెలిపించాలని ఓట్లర్లకు కూటమి పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమం అభివృద్ధి పథకాలను వివరించి కరపత్రాలను పంపిణిచేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్ళ పాలనలో పుట్టపర్తి అభివృద్ధి ఏమిచేశారని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు.పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని,ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.కూటమి పార్టీ అధికారంలోకి వస్తే పుట్టపర్తి డ్రైనేజి వ్యవస్థను నిర్మిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జల వెంకటరాముడు,బేకరి నాయుడు,ఆంబులెన్స్ రమేష్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు

అమరాపురం,మే 3,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మద్దనకుంట మిట్టినడుకు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు శ్రీదేవి దేవాలయంతో పాటు చిట్టినడుగులోని దొడగట్టమ్మ దేవాలయాల్లో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు టిడిపిపార్టీ జిల్లా కార్యదర్శి రాధకృష్ణ,మండల అధ్యక్షుడు గణేష్,ఎస్సీ సెల్ నియోజకర్గ అధ్యక్షుడు జయకుమార్,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,యువ నాయకుడు నాగోనిపల్లి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయాలలో టిడిపి నాయకులు విశేష పూజలు నిర్వహించారు.టిడిపి మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు మరియు పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధిలు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మంచి మోజార్టితో గెలవాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రశాంతంగా నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం

**మొదటిపేజి తరువాయి...** సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా జనరల్ అబ్జర్వర్ అన్బుకు మార్‌లు వివరించారు. శుక్రవారం భారత ఎన్నికల కమీషన్ న్యూఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితేష్ వ్యాస్ 4వ దశ ఎన్నికలు జరుగుతున్నరాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారు లు, నోడల్ అధికారులు, ఎన్నికల కమీషన్‌నుండి జిల్లాలకు కేటాయించ బడిన సాధారణ, వ్యయ,పోలీస్ పరిశీలకులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు 20-హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అన్బుకుమార్, దీపక్ రామచంద్ర తివారి, పోలీస్ అబ్జర్వర్ ఇమ్మెన్నా, వ్యయ పరిశీలకులుఅమిత్‌కుమార్, వినాయక్, రిధమ్ భద్జ, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అబ్జర్వర్లు వివరిస్తూ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని, స్వయంగా పరిశీలించి నట్లు తెలిపారు. ఎన్ఎస్‌టి, ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు, తదితర ఏర్పాట్లు నిబంధనల మేరకే ఉన్నాయని, సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల మేరకే సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని సంసిద్ధంగా ఏర్పాట్లు చేశారని, పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు, బిఎల్ఓల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేస్తామని, శత శాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకం, అవసరం మేరకు ఫోటో గ్రఫీ చేపడుతున్నట్లు తెలిపారు. స్వేఛ్చాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని, కనీస మౌళిక సదుపాయాలు, పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు షేడ్, వీల్ ఛైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## జీడిపల్లి రిజర్వాయరు చుట్టూ "కళ్యాణదుర్గం రాజకీయం"

**మొదటిపేజి తరువాయి...** రాజకీయాలు మారిపోవడం, ఎన్.టి.రామారావు పదవీచ్యుతుడుకావడం,మరణించడం జరిగిపోయింది. టిడిపి అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వకుండా 40 టిఎంసిల సథకాన్ని తాగునీరుకు మాత్రమే పరిమితం చేసి 4 టిఎంసిల ప్రాజెక్టుగా కుదించి మంగళం పాడేశారు.అనంతరం 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం చేపట్టి ఈ ప్రాజెక్టుకు ప్రాణం పోసి జీడిపల్లి రిజర్వాయరును నిర్మించించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి కర్నూలు జిల్లా మల్యాల వద్ద నుండి ఎత్తిపోతల ద్వారా జీడిపల్లి రిజర్వాయరు వరకూ కృష్ణాజలాలను తీసుకురావాలని సంకల్పించారు. అయితే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో ఈ ప్రాజెక్టు అగిపోతుందనుకునే సందర్భంలో కళ్యాణదుర్గం ప్రజాప్రతినిధిగా, రాష్ట్ర రెవెనూ ్యశాఖ మంత్రిగా ఉన్న నీలకంఠాపురం రఘువీరారెడ్డి అపర భగీరథుడుగా మల్యాల నుండి పాదయాత్ర ద్వారా కృష్ణాజలాలను జీడిపల్లి రిజర్వాయరు వరకూ నడిపించుకుంటూ వచ్చారు. అప్పట్లో పాదయాత్రలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు అందరు రాష్ట్ర మంత్రులు పాల్గొని ఈ ప్రాజెక్టు అవసరాన్ని చాటిచెప్పారు.ఇంతలో రాష్ట్రం విడిపోవడం, ప్రభుత్వాలు మారిపోవడం జరిగిపోయాయి,జీడిపల్లి రిజర్వాయరుకు ఎత్తిపోతల ద్వారా కృష్ణాజలాలు రావడంతో అక్కడి నుండి బలవంతులైన ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతాలకు తరలించుకుపోయేందుకు సిద్ధమయ్యారు. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమ రావాలంటే జీడిపల్లి రిజర్వాయరు నుండే నీటిని మళ్లించి పెనుగొండ వద్ద గొల్లపల్లి రిజర్వాయరు కట్టడం వల్లనే సాధ్యమైందన్నది చరిత్ర చెబుతున్న సత్యం. అయితే జీడిపల్లి నుండి కేవలం 18 కి॥మీ॥ దూరంలో కళ్యాణదుర్గం కరువు ప్రాంతానికి సాగునీరు అందించాలన్న నీలకంఠాపురం రఘువీరారెడ్డి అశయం మరుగునపడిపోయింది.ఈ నేపథ్యంలో 2014 టిడిపి పాలన చరమాంకంలో రాయదుర్గం బిటిపి ప్రాజెక్టుకు 2 టి.ఎం.సిలు, కుందుర్పి బ్రాంచ్‌కెనాలుద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి అప్పటి మంత్రి కాలువశ్రీనివాసులు, హనుమంతరాయచౌదరిల చొరవతో తిరిగి ప్రాణంపోసుకుంది. ఈనేపథ్యంలో సాక్షాత్తూ చంద్రబాబే వచ్చి కాలువ నిర్మాణానికి భూమిపూజచేసి పనులను ప్రారంభించారు, అయితే భూసేకరణ, పరిహారంచెల్లించే కార్యక్రమాలు పూర్తీకాకుండానే ఎన్నికలు ముంచుకొచ్చాయి. ఈ మద్య కాలంలో భూమి పరిహారం ఇవ్వకున్నా కొందరు రైతులు తమ భూములు ఇచ్చేందుకు ముందుకు రావడంతో అక్కడక్కడా కాలువల పనులు సాగాయి. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 25శాతం కంటే తక్కువ జరిగిన అన్ని పనులను రద్దు చేసింది. అయితే కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టును మాత్రం ప్రభుత్వం రద్దు చేయకుండా మరోసారి ప్రాణంపోసింది. నాలుగేళ్లపాలనలో పనులుచేయకుండా ఎన్నికల చరమాంకంలో వైకాపా కూడా భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించి మరలా రైతుల్లో అశలు నింపింది. ఇలా సుమారు రెండు దశాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ చెరువులకు సాగునీరు అంశాన్ని ఎన్నికల అస్త్రంగా అన్ని పార్టీలు వాడుకుంటూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అ ప్రాజెక్టు కాంట్రాక్టరు అమిలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గం అభ్యర్థిగా ప్రస్తుతం పోటీ చేస్తూండటంతో తాను గెలిస్తే రెండేళ్లలోగా 114 చెరువులకు సాగునీరు అందిస్తామని ఇస్తున్నహామీ నియోజకవర్గవ్యాప్లంగా హాట్ టాపిక్ అవుతోంది. ఇదిలా ఉంటే ఇంతకాలం పట్టించుకోని కాంట్రాక్టరు అమిలినేని ఇపుడు గెలిస్తే నీరు ఇస్తామని ప్రకటించుకోవడం హాస్యాప్పదమని, రైతులకు భూ పరిహారం ఇచ్చి జీవంపోసిన వైఎస్అర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకిరాగానే తొలి ప్రాధాన్యతగా పూర్తీ చేస్తామని వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రకటన రాజకీయ వేడిని రగిలిస్తోంది.తాజాగా రాయదుర్గం ఎమ్మెల్యే, విప్‌గా ఉన్న ప్రస్తుతం బిజెపినేత కాపురామచంద్రారెడ్డి కళ్యాణదుర్గం-రాయదుర్గం 114+58 చెరువులకు నీరందించేందుకు కేంద్రంసహాయంకోసం కృషిచేస్తామని ప్రకటించడం ఈ ప్రాజెక్టు మరింత ప్రాచుర్యం పొందినట్లైంది. మరి ఎన్నికల్లో ఏపార్టీ గెలుస్తుందో తెలియదు కాని, ఎవరు అధికారంలోకి వచ్చినా 114 చెరువులకు మాత్రం సాగునీరు ఇవ్వండి చాలంటూ ఎదురు చూస్తున్నారు.

## మెట్టు అసెంబ్లీ మెట్లు ఎక్కేనా..?

**మొదటిపేజి తరువాయి...** విజయం కోసం పని చేశాడు. 2019 ఎన్నికల్లో టిడిపి టికెట్ రాకపోవడంతో వైసీపీలోకి చేరి వైసీపీ అభ్యర్థి కాపు రామచంద్రారెడ్డి విజయం కోసం పని చేశారు. 2024 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పక్కన పెట్టి మెట్టు గోవిందరెడ్డికి వైసీపీ టికెట్టు ఇచ్చింది. టికెట్ రాలేదని అసంతృప్తికి గురైన కాపు రామచంద్రారెడ్డి బిజెపిలోకి చేరి ప్రస్తుతం కాలవ విజయం కోసం పని చేస్తున్నాడు. కాలవ శ్రీనివాసరెడ్డి ప్రత్యక్షంగా కాలవతో కలసి ప్రచారం చేయకపోయినప్పటికీ మెట్టు గోవిందరెడ్డి ఓటమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో అవినీతి అక్రమాలను ప్రభుత్వ వైఫల్యాలను మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఎండగట్టేందుకు ఎక్కువగా యత్నించారు. ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ తనదైన శైలిలో దూసుకుపోయారు. ప్రస్తుతం కాలవ శ్రీనివాసులు విజయం కోసం ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడు భరత్, తదితర టిడిపి నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఆ మేరకు వైసీపీని నియోజకవర్గంలో బలహీనం చేసేందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. వైసీపీ క్యాడర్‌ను తమవైపు తిప్పుకునేందుకు కొంత ప్రయత్నం చేసి సక్సెస్ అయినట్లు కూడా అభిప్రాయం ఉంది. మెట్టు గోవిందరెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉన్న ముల్లంగి నారాయణస్వామి సోదరులను వైసీపీ నుంచి టిడిపి వైపు తిప్పుకున్నట్లు తెలుస్తోంది. కణేకల్లు మ ండలంలోని కొల్హాపురం ఎంపిటిసి శ్రీనివాసులును, స్టేట్ హౌసింగ్ బో ర్డు డైరెక్టర్ శ్రీనివాసులును రాయదుర్గం కౌన్సిలర్ పద్మజ, పలువురు మాజీ కౌన్సిలర్లను వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చే విధంగా కాలవ గట్టి ప్రత్నం చేసి సాధించినట్లు తెలుస్తోంది. రాయదుర్గం పట్టణంలో వైసీపీ బలహీన పడుతున్నా, వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తగిన రీతిలో స్పందించడం లేదని వలసలు ఆపలేక పోతున్నారని విమర్శలు ఎక్కువ అవుతున్నాయి. పోలింగ్ సమయంలో దగ్గర పడుతున్నందున మెట్టు గోవిందరెడ్డి తగిన రీతిలో స్పందించకపోతే నష్టం వాటిల్లేప్రమాదం ఉందని, అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వైసీపీ అఅభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి విజయంకోసం ఆయన సతీమణి యశోధమ్మ, కుమారులు విశ్వనాథ్‌రెడ్డి, కుశాల్‌రెడ్డి, కోడలు శాంభవి, విస్తృతంగా ప్రచారంచేస్తున్నారు. మెట్టును గెలిపించాలని మెట్టు కుటుంబ సభ్యులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాయదుర్గం ఓటర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

04ATP03_04ATP03.qxd 03-05-2024 PM 10:54 Page 1



## రాజకీయ క్షేత్రం..సకుటుంబ సపరివార ప్రచారం..!



- ప్రచార పర్వంలో పెద్దారెడ్డికి ప్రత్యేక సత్కారాలు



మామ గెలుపే మా సంకల్పమంటున్న పెద్దకోడలు సాయి అర్చితారెడ్డి

తాడిపత్రి, మే3, ప్రభాతవార్తః తాడిపత్రి శాసనసభ ఎన్నికల ప్రచారంలో వైకాపా తరపున పోటీలో ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులే కాదు ఆ యన కుటుంబ సభ్యులు విస్తృతంగా పాల్గొంటున్నారు. పెద్దారె డ్డి గెలుపే లక్ష్యంగా తమ సొంత బాణీతో ఆకట్టు కుంటున్నారు. నియో జకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు, పా ర్టీ అభిమానులే గాక ఆయన కుటుంబ సభ్యులు అన్ని విధాలా తోడ ుగా ఉంటున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఆయా మండ లాల్లోని నాయ కులను, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను కలుపు కొని కొడుకులు హర్షవర్ధ న్‌రెడ్డి, సాయి ప్రతాప్‌రె డ్డిలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తు న్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి, పెద్దకోడలు సాయి అర్చితా రెడ్డి, చిన్నకోడలు మౌన అమృతారె డ్డిలు మహిళా నాయకులు, ప్రజాప్ర తినిధులతో కలసి పట్టణంలోని ఇంటి ంటికి వెళుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను, నియో జకవ ర్గంలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**ఃఅపూర్వ ఆదరణ..అశేష జనస్పందన..!** ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లెలకు వెళుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి, సాయి ప్రతాప్‌రెడ్డికి అశేష జనస్పందన కనిపిస్తుండగా పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే భార్య, కోడళ్లకు అపూర్వ ఆదరణ లభిస్తోంది. హర్షవ ర్ధన్‌రెడ్డి పల్లెల్లో పర్యటిస్తున్న ప్పుడు తన దృష్టికి వచ్చిన సమ స్యలను వింటూ వాటి మూ లాలను స్థానిక నా యకుల ద్వా రా తెలుసుకుం టూ పరిష్కార మార్గాలపై చర్చిసున్నారు. కేతి రెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి మండ లాల్లో పర్యటిస్తున్నప్పుడు స్థానిక మండల నాయకులు, గ్రామీణ నాయకులతో తమ పార్టీకి ఎక్కడ ఆద రణ మెండుగా ఉంది, ఎక్కడ ఎ నుకబడింది, వాటికి కారణాలు, పరిష్కార మార్గాల గురించి చర్చిస్తూ ప్రచా రంలో ముందుకు సాగుతున్నారు. పట్టణ ంలో ఈ సారి ఎలాగైనా పట్టు పెంచు కోవాలనే సంకల్పంతో పెద్దారెడ్డి భార్య, కోడళ్ల ఇంటింటికి వెళ్లి జగన్ పాలన ఎలా ఉంది, పట్టణంలో ప్రశాంతత ఎలా ఉంది, సంక్షేమ పథకాల వల్ల పేదల బతుకుల్లో ఎలా వెలుగులు నిం డాయో ఓటర్లకు వివరిస్తూ వారి ఆదరణ పొందుతున్నారు. ఈ అయిదేళ్లలో ఓటర్లు తాము పొందిన లబ్ధిని వివరిస్తూ ఈ సారి కూడా ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తామని బహిరంగంగానే చెబుతున్నారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

## బాలకృష్ణను ఓడించండి - లక్ష్మీపార్వతి పిలుపు



మాట్లాడుతున్న లక్ష్మీపార్వతి

హిందూపురం టౌన్, మే 3 ప్రభాతవార్త

హిందూపురంలో నందమూరి బాలకృష్ణను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని స్వర్గీయ ఎన్‌టిఆర్ సతీమణి లక్ష్మీపార్వతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె హిందూపురం పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్‌నిశ్చల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీపార్వతి మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం వైసిపి అభ్యర్థి దీపికను గెలిపించాలని అభిమానం వేరు అభివృద్ధి వేరు అభివృద్ధి కోసం వైసిపికి ఓటు వేయాలని ఆమె కోరారు. కన్న తండ్రికి అం డగా నిలబడని బాలకృష్ణకు ప్రజలు ఏరకంగా అండగా వుంటారని ప్రశ్నిం చారు. బాలకృష్ణ కేసుల్లో ఇరుక్కున్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తాను స్వయంగా కలిసి కేసు లేకుండా చేయించాను అందుకు బాలకృష్ణనే సాక్ష్యమన్నారు. ఆ పద సమయంలో ఎన్‌టిఆర్ కుటుంబ గౌర వాన్ని కాపాడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. హిందూపురం నియో జకవ ర్గంలో అభివృద్ధి జరగా లంటే బాలకృష్ణ ఓడిపోవా లని వైసిపి గెలవాలని తెలిపారు. ఈ సమా వేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్‌నిశ్చల్, వైసిపి నాయ కు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో కూడిన ప్రజా సేవకుడు అతుల్‌కుమార్ అంజన్

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అతుల్‌కుమార్‌కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, మే 03 ప్రభాతవార్త బ్యూరో

గత 12ఏళ్లలో 2.14 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు ఎన్డీఏ, యూపిఏ ప్రభుత్వాలే కారణమని కుండబద్దలు కొట్టి చెప్పే సిపిఐ అగ్రనేత అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజజన్ కంఠం మూగబోయిందని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున మర ణించిన అతుల్‌కుమార్ అంజన్‌చిత్రపటానికి సిపిఐ రాష్ట్రకార్యదర్శి తోపా టు నాయకులు పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ కార్యరకమానికి సిపి ఐ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘంజిల్లా కార్యదర్శి సి.మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు..

అతుల్‌కుమార్ అంజన్ రైతుల కోసం పోరాట పరి·మగల వ్యక్తి, వ్యవ సాయ కార్మికుల పొట్టకొట్టి కార్పొరేట్ల కడుపు నింప డంలో అటు యూపిఏ అయినా ఇటు ఎన్డీఏ అయినా ఒకటేనని పలు ఉద్య మాలలో చెప్పడం జరిగిందన్నారు. అతుల్‌కుమార్ అంజన్ ఉత్తర ప్రదేశ్ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని మండి పడ్డ అతుల్ కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెంద డంపట్ల సిపిఐ పార్టీకి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకర మన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీ య ప్రధాన కార్య దర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ సుదీర్ఘ కాలం అఖిల భారత కిసాన్ సభకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహి స్తూ రైతులు ఎదుర్కొ ంటున్న అనేక సమస్యల సాధన కోసం పోరాడిన యోధుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయ ణస్వామి, ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్, రైతు సంఘం జిల్లాఉపాధ్య క్షులుపి. రామకృష్ణ, జిల్లా కార్యదర్శి టి.నారా యణస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రమణయ్య, అలిపిర, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యద ర్శి కుళ్లాయి స్వామి, రమణయ్య, వంశీ, హనుమంతు, హరి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్, వి.కృష్ణుడు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇలాఖాలో టిడిపి పాగా

### - పసుపుమయంగా మారిన నాయనాకోట తాండా - మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి 110 కుటుంబాలు



టిడిపిలోకి చేరిన వారితో పల్లె

ఓబుళదేవరచెరువు, మే 3, ప్రభాతవార్త : వైసిపి ఇలాఖా ఓడిచెరువు మండలం నాయనాకోట తండాలో తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. దీంతో తాండా మొత్తం పసుమయంగా మారింది. శుక్రవారం వైసిపి నుంచి 110 కుటుంబాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. నాయనాకోట తాండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంకు ముందు నుంచి తాండా వాసులు కాంగ్రెస్ తదనంతరం వైసిపికి కంచుకోటలుగా ఉండే వని ఈ రోజు తాండా మొత్తం టిడిపిలోకి రావడంతో ఎంతో ఆనం దంగా ఉందని మాజీ మంత్రి పల్లె అన్నారు. తాండా వాసుల చేరికలు టిడిపి శ్రేణు ల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయన్నారు. టిడిపిలోకి అధికా రంలోకి రాగా నే ఈ గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో అగ్రతాంబూళం వేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు కొల్లకుంట్ల అంజినప్ప, ఎన్నికల పరిశీలకులు డిఎన్ మూర్తి, జనసేన ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, న్యాయవాది రాజశేఖర్, కన్వీనర్ జయచంద్ర, మజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, యువనాయకుడు ఎద్దుల ప్రమోద్‌రెడ్డి, కాలేనా యక్‌లు పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానం పలికారు. పార్టీ లోకి చేరిన అక్కులప్పనాయక్, వెంటేష్‌నాయక్ తదితరులు మాట్లా డుతూ. ...వైసిపి పార్టీ వైఖరి పట్ల తాము విసుగుచెంది టిడిపిలోకి చేరామ న్నారు. టిడిపి బలోపేతమే లక్ష్యంగా పనిచేసి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూ రరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసార ధిల గెలుపులో ప్రధాన పాత్ర పోషిస్తామన్నారు. ఇదే సందర్భంలో తిప్పే పల్లి తాండాకు చెందిన వేణు నాయక్, ఉత్తప్ప నా యక్‌లు పల్లె సమక్ష ంలో టిడిపిలోకి చేరా రు. అంతకు ము ందు తాండా వాసులు, టిడిపి శ్రేణులు పల్లెపై పూలు చల్లుతూ, బాణా సంచా పేల్చుతూ, మహిళల మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం , బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, వడ్డెర్ల మాజీ కన్వీనర్ రాజారెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, డాక్టర్ జాకీర్ అహ్మద్, ఇడగొట్టు ఆంజనేయులు, పీట్ల మనోహర్, జనసేన మేకల ఈశ్వర్, సతీష్, దివాక ర్‌రెడ్డి, కొత్తచెరువు టౌన్ కన్వీనర్ వల్లిపి శ్రీనివాసులు, బొంతలపల్లి సర్పంచ్ శ్రీనివా సులుతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ఎన్ని కుట్రలు చేసిన మళ్లి ముఖ్యమంత్రి జగనే

### -రాష్ట్ర తెలుగు అకాడమి చైర్మెన్ లక్ష్మిపార్వతి



మాట్లాడుతున్న లక్ష్మిపార్వతి.

గోరంట్ల మే 03 ప్రభాతవార్త

మోసానికి కేరాఫ్ మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు అని,కూటమి ఎన్ని కుట్రలు చేసిన మళ్లి ముఖ్యమంత్రి జగనే అని లక్ష్మిపార్వతి పేర్కొ న్నారు.శుక్రవారం గోరంట్ల పట్టణంలో వైసిపి కార్యలయంలో కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన మంత్రి ఉషాశ్రీ,రాష్ట్ర తెలుగు అకాడమి చైర్మెన్ లక్ష్మిపార్వతి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చంద్రబాబు వల్ల నష్టపోయినది ఎక్కువగా ఎన్టీఆర్ కుటుంబం అని అలాగే కుప్ప ప్రజలను 35 ఏళ్ళుగా మోసం చేస్తున్నారని విమర్శించారు.కుప్పంలో దొంగ ఓట్లతోనే గెలుస్తున్నారని ఆరోపించారు.ఇప్పుడు కూడా రాబోయే ఎన్నికల్లో వ్యవస్థలను మేనేజ్ చేసి గెలవాలని చూస్తున్నారన్నారు.అలాగే కరువు చంద్రబాబు ఇద్దరూ కవల పిల్లలని ఆనాడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అప్పట్లోనే అన్నారని ఎద్దేవా చేశారు.అలాగే కూటమి ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి వైపే ప్రజలు నిలబడి ముఖ్యమంత్రిని చేసుకుంటారు అని ఆమె తెలిపారు.అలాగే పెనుకొండ నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంచి మనస్సు ఉన్న ఉషాశ్రీ ని గెలిపి చాలని ఆమె కోరారు.అలాగే మంత్రి ఉషాశ్రీ మాట్లా డుతూ దుర్యోదన సైన్యం అంతా కలిసి రాష్ట్రంలో వైసిపిని ఓడించాలని తిరు గుతున్నారని అంతా కలిసి ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో వైకాపా పార్టీ విజయం తథ్యమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల సర్పంచ్ సరోజ,నాగేనాయక్,ఉప సర్పంచ్ రాజారెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప,సీనియర్ నాయకులు పెయ్యాల రామలిం గారెడ్డి, మజి సర్పంచ్ వెంక టశివా రెడ్డి ,హరినాథ్‌రెడ్డి, రఘు రామిరెడ్డి,డాక్టర్ భాషా, మేదర శంకరా, నరసిం హరెడ్డి,మిశ్చర్ క్రిష్టారెడ్డి, చిన్నపరెడ్డి, గంగూలి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ పకడ్బంధీగా జరగాలి

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, మే 3 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు-2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కం ట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ పకడ్బంధీగా జరగాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంత పురం కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్‌పి అమిత్ బర్దర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రిజిస్టర్లు సజావుగా నమోదు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నమోదు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. చెక్‌పోస్టు లైవ్ స్ట్రీమింగ్, ఎఫ్‌ఎస్‌టి వాహనాల లైవ్ స్ట్రీమింగ్, జిపిఎఫ్ ద్వారా వెహికల్ మూమెంట్ ట్రాకింగ్‌ను నిరంతరం కొనసాగిం చాలన్నారు. రాత్రి సమయాల్లో లైవ్ స్ట్రీమింగ్ బాగా జరుగుతో ందా, ఏవైనా సమస్యలు వు న్నాయా అంటూ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, నోడల్ అధికారి ఉమామహే శ్వరమ్మ, డిఎస్‌పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరెడ్డి.

పుట్టపర్తి రూరల్ మే 03 ప్రభాతవార్త

ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సింధూరరెడ్డి పేర్కొన్నారు.ఆమె పుట్టపర్తి మండల పరిధిలోని పెడబల్లి,సుబ్బరాయనపల్లి,పెద్దతాండ,చిన్న తాండా,గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఆమెకు పెడబల్లి పంచాయితి ప్రజలు బ్రహ్మరధం పట్టారు.అడుగడుగునా మంగళ హారతులు డప్పు వాయిద్యాలతో గ్రామంలో రోడ్ షో నిర్వహించారు.ఈ ఐదేళ్ళ పాల నలో పుట్టపర్తిలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని ప్రశ్ని ంచారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమెకు స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తు,బాణాసంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు.ప్రజలు నీరాజనాలు పలికారు.మహిళలు హారతులు పట్టారు.ఈ సందర్భంగా పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి నడయాడిన పుణ్యభూమిలో వైసిపి అరాచక పాలన కోనసాగుతొందన్నారు.సాయిబాబా ఆశీస్సులతో త్రాగునీరు అందిస్తుంటే ఆ నీటిని సైతం వైసిపి నాయకులు తమ తోటకు మళ్లించుకోని ప్రజలకు నీరు లేకుండా చేస్తున్నారని తెలిపారు.మౌళికవసతులు కల్పిం డంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆనాడు టిడిపి ప్రభుత్వం వేసిన రోడ్లకు తట్టెడు మట్టిని కూడా ఆరోడ్ల పై వీరి ప్రభుత్వం వేయలేదన్నారు.పల్లె అంటే పుట్టపర్తి,పుట్టపర్తి అంటే పల్లె అని బ్రాండ్ అంబాజిడర్ గా పిలుస్తారని తెలిపారు.రాష్ట్రంలో వైసిపికి కాలం చెల్లిందని టిడిపి అధికారంలోకి రావడం ఖాయ మని అన్నారు.పుట్టపర్తి గడ్డపై టిడిపి జెండా ఎగరడం ఖాయ మన్నారు.మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులైన పల్లె సింధూ రరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పార్ధ సారధి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పెడబల్లి టిడిపి నాయకులు శ్రీరాం నాయక్, శివప్ప, కుళ్లాయప్ప ,వెంకట రాముడు,మాజి ఎంపిటిసి గడ్డం కృష్ణానాయక్,కొట్లపల్లి కంసల నారాయణస్వామి, మాజిసర్పంచ్ రామసు బ్బారెడ్డి,నాగిరెడ్డి, నేతమప్ప, రామాంజి,బిజెపి నాయకులు డాక్టర్ రాఘవేంద్ర, భాస్కర్‌రెడ్డి,మాజి సైనికుడు మహానంద, జనసేన నాయకుడు శ్యాంసుందర్, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ విజయవంతం చేయండి

### - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, మే 03, ప్రభాతవార్త ప్రతినిధి:

పోస్టల్ బ్యాలెట్ నిర్వహణను విజయవంతం చేయాలని శ్రీసత్య సాయిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపుని చ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, శ్రీసత్యసాయి జిల్లా లో పని చేస్తూ జిల్లాలోనే ఓటరుగా నమోదైన ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు, ఈ జిల్లాలో ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓట రుగా ఉన్న వారుఈ నెల 4,6 తేదీలలో నిర్వహించనున్న పోస్టల్ బ్యాలె ట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయి ఫెసిలిటేషన్ కేంద్రాలు 155-రాప్తాడు నియోజకవర్గంకు అనంతపురం నగరంలో పానగల్ రోడ్డులో ఉన్న టిటిడిసి కేంద్రం, 156 మడకశిర నియోజకవర్గంకు మడకశిరలోని పాత తహశీల్దార్ కార్యాలయం, 157-హిందూపురంలో పాత తహశీల్దార్ కార్యాలయం, 158 పెనుకొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 159 పుట్ట పర్తిలో చిన్నంపల్లి జడ్పి ఉన్నత పాఠశాల, 160 ధర్మవరంలో సాయి కృప డిగ్రీ కళాశాల, 161 కదిరిలో జడ్పి బాలికల ఉన్నత పాఠశాల నందు ఈ నెల 4,6 తేదీలలో పిఓ, ఎపిఓలకు ఆయా నియోజకవర్గాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం, అనంతరం ఫెలిటేషన్ కేంద్రం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంకల్పి ంచడం జరుగుతుందన్నారు. ఓపిఓలకు ఈ నెల 7వ తేదిన ఆయా నియోజకవర్గాల ఫెసిలిటేషన్ కేంద్రం పోస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని,కావున ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లాలో పనిచేస్తూ ఇతరజిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు, మీడియా పర్స న్స్, వీడియో గ్రాఫర్లు, ఫోటో గ్రాఫర్లు ఆయా నియోజకవర్గాలలో ఈ నెల 4,6 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలన్నారు. ఇందుకు ఎన్నికల విధుల అపాయి ంట్‌మెంట్ ఆర్డర్, ఓటరు ఐడి, ఆధార్, ఎంప్లా ఐడితో పాటు మీ ఓటు ఉన్న పోలింగ్ స్టేషన్ (బూత్), పార్ట్‌నెంబర్ ఓటర్ల జాబితాలో మీ ఓటు క్రమ సంఖ్యను తెలుసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్ళిన పిదప 13ఎ డిక్లరేషన్, 13బి కవర్‌ఎ, 13సి కవర్ బి, ఫారం 13డి సూచనలు, బ్యాలెట్ ఇస్తారన్నారు. 13ఎ పూరించి అందులో మీకు ఇచ్చిన పోస్టల్ బ్యాలెట్ సీరియల్ నెంబర్‌ను తప్పకుండా రాయాలని, మీ సంతకంతో పాటు గెజిటెడ్ సంతకం చేయించాలని, గెజిటెడ్ ఆఫీసర్‌ను కూడా అక్కడే ఏర్పాటు చేస్తామ న్నారు. 13బిలో కూడా పోస్టల్ బ్యాలెట్ సీరియల్ నెంబర్‌ను తప్పనిసరిగా రాయాలని, లేకుంటే ఇన్వాలిడ్ అవుతుందన్నారు. టిక్ చేసిన బ్యాలెట్‌ను అందులో పెట్టి సీల్ చేయాలని, 13సి ఔటర్ కవర్, 13బి ఇన్నర్ వకర్‌ను, 13ఎ డిక్లరేషన్‌లను ఉంచి సీల్ చేసి కవర్‌పై పూర్తి వివరాలు చేసిన పిదప అక్కడే ఏర్పాటు చేసిన పోస్ట్ బాక్స్‌లో పోస్టల్ బ్యాలెట్ కవర్ వేయాలని సూచించారు.

## కలెక్టరేట్‌లో పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన సప్లమెంటరీ ఈవిఎంల ర్యాండమైజేషన్

### - పారదర్శకంగా ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 3 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం అనంతపురం పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. సప్లమెంటరీ బ్యాలెట్ యూనిట్‌లకు సంబంధించి 2,350 బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామ న్నారు. ఎన్నికల కమీషన్ ఈవిఎంలు, వివిప్యాట్ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదే శాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈవిఎస్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకంగా పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబ ంధించి సప్లమెంటరీ ఈవి ఎంల ర్యాండమై జేషన్ ప్రక్రియను చేపట్టామని తెలి పారు. ఈ సమా వేశంలో నగర పాలక సంస్థ కమీ షనర్ మేఘస్వరూప్, నోడ ల్ అధికారి నరసిం హారావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు అయిన తెలుగుదేశంపార్టీ ప్రతి నిధి పవన్‌కుమార్, ఆప్ ప్రతి నిధి మసూద్‌వలీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.ఇమామ్‌వలీ, బహుజన సమాజ్ పార్టీ హేమసుం దర్‌రాజు, సమాజ్‌వాది పార్టీ షేక్‌నిజాం, స్వతంత్ర అభ్యర్థులు చౌడేశ్వరి, కేతిరెడ్డి రఘునాథరెడ్డి, రమణారెడ్డి, బిఎస్‌పి ప్రతినిధి దుర్గేష్, బిజెపి ప్రతినిధి శ్యాంసుందర్, వైసిపి ప్రతినిధి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌రెడ్డి చేతనైతే వలసలు ఇప్పటికైనా ఆపుకో

### - నీ పార్టీని కాపాడుకోలేని వాడివి.. ప్రజలకు ఏం చేస్తావ్ - మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

### - వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు



పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత శ్రీ రామ్‌లు

అనంతపురం, మే 03 ప్రభాతవార్త బ్యూరో

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి చేతనైతే.. మీపార్టీలో వలసలు ఆపుకోవాలని మాజీ మంత్రిపరిటాలసునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా అనంతపురంలోని క్యాంప్‌కార్యాలయంలో 90 కుటుంబాల వారు వైకాపా నుంచి టిడిపిలో చేరారు. పరిటాలసునీతసమక్షంలో ఆత్మకూరు మ ండలం పి.యాలేరు గ్రామం నుంచి 18 కుటుంబాలు, వై.కొత్తపల్లి గ్రామం నుంచి 2 కుటుం బాలు, కనగానపల్లి మండలం కోనాపురం గ్రామం నుంచి 11 కుటుంబాలు, తగరకుంట గ్రామంనుంచి 5 కుటుంబాలు, చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాది ఒడి గ్రామంనుంచి 11 కుటుంబాలు, రామగిరి మండలం, దుబ్బార్లపల్లి గ్రామంనుంచి ఒక ముఖ్యనాయకుడు, పెద్దకొండాపురం గ్రామం నుంచి 5 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే అనంతపురం క్యాంప్‌కార్యాలయంలోనే పరిటాల సిద్దార్థ సమక్షంలో అనంతపురంరూరల్ మండలం ఉప్పరపల్లిగ్రామం ను ంచి 20 కుటుంబాలు,కనగానపల్లి మండలం నరసంపల్ల గ్రామం నుంచి 11 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరికికండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా పరి టాల సునీత మాట్లాడుతూ.. ఎన్నికలకు ఇక 10రోజులు కూడా గడువు లేదని, పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు అనుక్షణ ంప్రజల మధ్యనే ఉండాలన్నారు. వీలైనంత మందిని టిడిపివైపు వచ్చేలా చేయాలన్నారు. కూటమి విడుదలచేసిన మేనిఫె స్టోకి సంబంధించిన పథకా లను ప్రజలకు వివరించాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు బెదిరింపులు మానేసి, సొంత పార్టీ నాయకులకు ఇప్పుడు న్యాయం చేయాలని సూచించారు. అసలు మీ పార్టీని కాపాడుకోలేని వారు ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

## టిడిపి హయాంలో అభివృద్ధి అంటే ఊరికి నలుగురు బాగుపడడం

### - చంద్రబాబు మోసం మాటలను నమ్మి మనకు అన్నం పెట్టే చేతులను నరుక్కోవద్దండి

### - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మే 03 ప్రభాతవార్త బ్యూరో

పరిటాల కుటుంబానికి 25 ఏళ్లపాటు అధికారం ఇస్తే వారి కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. శుక్రవారం కనగానపల్లి మం డలం మ ఉత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, కోనాపురం, పాహిపాళ ్యం, కొత్తూరు, తగరకుంట, కెకెతాండా, తూముచెర్ల, సిఎన్ కోట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామా ల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిటాల హయాంలో ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఊరికి నలుగురు బాగుపడడం అన్నారు. ముత్తవకుంట్లను గతంలో వివేక్ ఒబెరాయ్ దత్తత తీసుకున్నాడు, ఆయన అభివృద్ధి కోసం డబ్బులు ఇచ్చినా అవి ఎక్కడికి పోయాయో పరిటాల కుటుంబానికే తెలియాలి అని ఆరో పించారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబాన్ని అభివృద్ధి చేయాలన్నదే తో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి లక్ష్యం. జగన్ ఆశయం, అందుకోసమే ప్రతి ఒక్కరికీ మంచి చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అన్నారు. రాప్తాడు నియోజకవర్గంకు సోలార్ పవర్ ప్రాజెక్టు తీసుకొ చ్చాం. టెండర్లు పిలిచారు. భూములు కూడా డబ్బులు ఇచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి. ఈ ప్రాంతంలోని అందరికీ ఉపాధి లభిస్తుంది. అలాగే 600 మందికి ఉద్యో గాలు కూడా ఇవ్వబోతు న్నా మని ఆయన వెల్లడించారు. 25 ఏళ్లు పరిటాల కుటుం బాన్ని మీ భుజాన మోసి నా అది వారి గొప్పతనం అను కుంటున్నారు. తప్ప ప్రజల కష్టం అని భావించ డం లేద న్నారు. మీ ఆశీస్సులతో ఎం ఎల్‌ఎ అయిన తర్వాత మీ కో సం పని చేస్తున్నా, మా ఆ స్తులను ఫణంగా పెట్టి ప్రజాసేవ చేస్తున్నా, మేం సంపదంతా మీకే పెట్టా ం, మాకు ప్రేమ ఉంది కాబట్టే ఇవన్నీ చేశాం. మీకు ఒకసారి ఆలోచించండి, పరిటాల కుటుంబం ఏమి మేలు చేసిందో ఆలోచించండి, ఈ ఐదేళ్లూ మీ ఇంటి వద్దకే పథకాలు వచ్చాయి, వాళ్లు గెలిస్తే మళ్లీ ఇళ్ల వద్ద కాచుకోవాలి, ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఫ్యాన్‌గుర్తుపై ఓటు వెయ్యండి, ఎంపి అభ్య ర్థిగా పోటీ చేస్తున్న శాంతమ్మను, ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని కోరారు.

## మే 6నుంచి జీ తెలుగులో సరికొత్త సీరియల్ జానకి రామయ్యగారి మనవరాలు




జానకి రామయ్య సీరియల్ పోస్టర్

అనంతపురం, మే 3 ప్రభాతవార్త బ్యూరో

ప్రేమ, బాధ్యతల నడుమస ఆగే సరి కొ త్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరి యల్ జానకి రామయ్య మనవరాలు, అను రాగం, ఆప్యాయతల నడుమ పెరిగిన తన అభిరు చికి తగిన అమ్మాయి కోసం వెతికే అబ్బా యి, కుటుంబ బాధ్యతల్లో తల మునక లైన అమ్మాయి మధ్య సాగే అం దమైన ప్రేమ కథగా ఈ సీరియల్ ప్రేక్ష కుల ముందుకురానుంది.

ఆకట్టుకునే కథతో రానున్న జానకి రామయ్య మనవ రాలు మే 6న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది.